
జీవన
సమస్య


తప్పక చదవండి ! నేడే మీ కాపీ రిజర్వ్ చేసుకోండి ! !

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక పరాభవ ఉగాది నవలల పోటీలో
తృతీయ బహుమతి పొందిన ప్రసిద్ధ రచయిత్రి
**కుమారి గంటి వెంకటరమణ**
లేఖిని నుండి వెలువడిన మహోజ్జ్వల నవల

నిష్క్రమణ

మీ రసహృదయాలను రంజింపజేయడానికై **తెలుగు వెలుగు** దీపావళి ప్రత్యేక సంచిక నుండి ధారావాహికంగా వెలువడుతోంది !! నేడే సంవత్సర చందా రు. 6—00 కట్టండి.

వివరాలకు : తెలుగు వెలుగు, సచిత్ర మాస పత్రిక
విజయవాడ—2.




# తీరిన సమస్య

ఉష తల్లి.

ఒక్క ఉదుటున లేచి తిరిగింది జడ ముందు పడేలా. మెల్లిమెల్లిగా మెట్లు ఎక్కింది. తలుపు తీసింది. "హల్లో" అని అరిచి ఒక్క పరుగున పోయి మాస్టారి చేతుల్లో ఉన్న ఫోటో తీసుకోబోయింది. అందనీయక చెయ్యి పైకెత్తి పెట్టాడు.

బుంగమూతిపెట్టి నిలుచుంది, జడరిబ్బను విప్పి మళ్ళీ ముడివేస్తూ.

"అమ్మ దొంగా! ఇది ఎక్కడిది నీకు? ఎలా సంపాదించావు?" అన్నాడు తృప్తిగా చూస్తూ మోహన్.

"మనస్సు ఉంటే మార్గం!" కొంటెగా చూస్తూ అంది. పాత చిలిపితనం తలెత్తింది.

"ఉషా! మరి ఇన్నాళ్లు నన్ను ఎందుకు ఏడిపించావు? నీకు న్యాయమా?" మాస్టారిలాగే ప్రశ్నించాడు మోహన్.

"శిష్యురాలి మనస్సు గ్రహించలేని గురువుగారికి నా కేమి తెలుసు?"

"ఉషా, ఇప్పుడు నా హృదయం ఎంత తేలికగా ఉందో చూడు!" అంటూ చటుక్కున చెయ్యి పుచ్చుకొని గుండెలకు ఆనించుకున్నాడు.

ట్రేతో తలుపు తోసుకుంటూ నాయర్ వచ్చాడు. గభుక్కున చేతులు విడిపించుకొన్నారు. నాయర్ చూసి చూడనట్లే వచ్చి టీపాయ్‌మీద ట్రే ఉంచి వెళ్లాడు.

"ఇప్పుడు ఇవన్నీ తినే ఓపిక లేదు. ఇక్కడికి రాగానే కడుపు నిండిపోయింది. ఉష నా ఉష అయింది ఈ క్షణం నుండి!" అన్నాడు మోహన్.

"మధ్యాహ్నం భోజనంచేసి ఉండరు ట్రెయిన్‌లో. పోనీ, చల్లని పానీయం తాగి చల్లబడండి." నవ్వు దాచుకొంటూ అంది.

"అప్పుడే నన్నుగురించి శ్రద్ధ వహిస్తున్నావే! నేను భోజనం చెయ్యలేదని ఎలా తెలుసు?"

"పుట్టిన పాపాయికి పాలుతాగటం ఎవ్వరు నేర్పుతారు? ఇది స్త్రీసహజమైన బుద్ధి మేష్టారూ!"

"అబ్బో! నేను అనుకొన్నదానికంటే మాటలు చాలావచ్చాయే" అంటూ బుగ్గమీద చిటిక వేశాడు.

"మీరు నా గురువుగారని మరిచిపోతున్నారు. సంవత్సరం సహవాసదోషం!" పెదవులు బిగించి నవ్వింది.

అలిసిపోతున్న దినకరుణ్ణి ఛాయ ఎదురేగి హృదయానికి హత్తుకుంది. పైటచెంగు జారి దినకరుణ్ణి కప్పివేసింది. కిటికీలోనుంచి సంధ్యారాగాన్ని చూస్తున్న వీరి చూపు ఏడుకొండలవైపు మళ్ళింది.

శిరస్సుమీద ఉన్న మణులు ఇచ్చే వెలుగులో దారి చూచుకుంటూ ఊగులాడుకుంటూ, ఒక్కొక్క కొండ దాటుకుంటూ, నాగకన్యలు వెడుతున్నట్లుంది ఎలక్ట్రిక్ దీపాలు ఇచ్చే వెలుగు.

ఉష నడుము చుట్టూ చెయ్యివేస్తూ మోహన్, "మనిద్దరం ఒక్కటి అయితే ఒక్కొక్కమెట్టు ఎక్కుతూ వస్తామని, ఆ దీపాలు వెలిగినప్పుడల్లా మొక్కేవాణ్ణి" అన్నాడు నడుము బిగిస్తూ.

“క్షౌరఖండన చేయిస్తానని మొక్కుకోలేదు, నయం కదూ!” చుట్టిన వేతిని గట్టిగా అదుముకుంటూ అంది.

“మీ నాన్నగారు నిన్ను నాకు ఇవ్వనంటే అదీ ఇమ్ముకొంటా.” బరువుగా అన్నాడు.

“పనినిబట్టి లంచం ఖరీదు కూడా పెరుగుతుంది కదూ!” కిలకిలా నవ్వింది.

“ఊఁ...ఎప్పుడూ చిలిపితనం చిందిస్తూ ఉంటావు! ఇందాక ఒక్కక్షణం పూర్తిగా స్త్రీబుద్ధి చూపించావు!” నడుముమీదినుండి చెయ్యి పైకి లేచింది.

“మేస్టారూ, మీరు మగబుద్ధిని చూపించకండి.” మెరుపులా విడిపించుకొని లైటు స్విచ్ వేసింది.

“ఉషా, పెళ్లి అయ్యాక కూడ మేస్టారూ! మేస్టారూ! అని పిలిచేలా ఉన్నావు నన్ను నిన్ను చూస్తుంటే.” నిండుగా నవ్వాడు.

“మీరు ఎప్పుడూ నామాస్టారే, నాదైవం మీరు!” అని పాదాల దగ్గిర వంగి పాదాలను ముద్దు పెట్టుకుంది.

నిశ్చేష్టుడై నిలిచిపోయాడు. గుండెల్లో ప్రేమ పొంగిపొర్లింది. మోకాళ్ళమీద వంగిఉన్న ఉషను చూడ గానే ఆనాటి శ్రీరామచంద్రుని ముందున్న అహల్య గుర్తుకు వచ్చింది. మనస్సులోనే దీవించి, బుజాలు గుచ్చి ఎత్తాడు. మూసిఉన్న కనురెప్పలలో రెండు నీటి బిందువులు రాలడానికని సిద్ధంగా ఉన్నాయి. అవి కింద పడకుండా తన నోటితోనే అద్దివేశాడు.

“ఉష నా ఉష! నామీద నీకు ప్రేమ ఉందను కొన్నాను. కాని, ఇంత అపారమైన ప్రేమ నీ చిన్ని గుండెలో నాకొరకు దాచి ఉంచావని తెలియదు. ఉ... ష..నా...రాణి. నేను అదృష్టవంతుణ్ణే, ఉషా...నా జీవితం ఆనందంగా ఉండటానికి ఈ ఒక్కక్షణం చాలు.” చెంపకు చెంప రాస్తూ ఉష చెవుల్లో గుసగుస లాడినాడు. వారి వేడిశ్వాసలకు హృదయంలోని ప్రేమ ఆవిరిగా మారి మేఘమైపోయింది.

కిటికీలోనుండి వీరిని చూచిన నెలరాజు నోరు అంతా విప్పి నవ్వాడు. చల్లని వెన్నెల కిరణాలు తగిలి ప్రేమ మేఘం వర్షించింది. అవి ఆనందాశ్రువులని ఇద్దరికీ తెలుసు.

టింగ్...టింగ్...టింగ్. ఫోను పిలిచింది. ఈసారి ఉష హుషారుగా ఎత్తింది ఫోను.

● ● ● ●

సూర్యుడు నీలి కొండల చాటుకు పోతున్నాడు. ఉడువీధిఅంతా ఎరుపురంగు పులుముకుంది. ఓ తెల్లని మేఘం ఒంటె ఆకారం దాల్చి తీరికగా గగనయానం చేస్తూంది. తోట మధ్యలో ఆకుపచ్చని రంగు గార్డెనింగ్ చైయిర్‌లోకూర్చునినింగివైపు చూస్తూంది ఉష.

“చిన్నమ్మగారూ. . .” పనిపిల్ల కంఠ స్వరం.

చూపు మరల్చకుండానే “ఏమే మంగీ! మాస్టారు గారు వచ్చారా?” అంది.

“వనదేవతను వెతుక్కుంటూ వచ్చామండీ!” మోహన్ ఆడగొంతుతో అన్నాడు.

వెంటనే లేచి “నమస్కారం, మాస్టారూ. రండి, కూర్చోండి!' అని కుర్చీ చూపించింది.

పళ్ళు బైటపెట్టి చూస్తున్న పనిపిల్లవైపు తిరిగి, “నాయర్‌కు చెప్పు టీ తీసుకు రమ్మని” అని చెప్పింది ఉష. ఇంకా కదలకుండా ఉన్న దానివైపు గుడ్లు ఉరిమింది.

ఉషదగ్గిర దానికి కొంత చనువు. తల గోక్కుంటూ వెనక్కి తిరిగి చూస్తూ పోయింది, బిగతీపికట్టిన జడ తిప్పుకుంటూ.

“ఉషా, ప్రకృతి కన్యలా ఉన్నావు గ్రీన్ డ్రెస్‌లో! నిన్ను చూస్తుంటే ఆశుకవిత్వం వచ్చేస్తుంది ఎవ్వరికైనా.” మెచ్చుకున్నట్లు చూస్తూ అన్నాడు.

“ఎవ్వరికో ఎందుకూ? మీకు వస్తుందని చెప్ప కూడదూ!” శూన్యంలోకి చూస్తూ పలికింది.

“ఎవ్వరిని అలా వెతుకుతున్నావు? ఏ యక్షుడైనా పుష్పక విమానంలో పోతూ నిన్ను మోహించి నాకు దక్కకుండా చేయుగలడు!” విచారాన్ని అభినయిస్తూ అన్నాడు.

“మీ పురుషుల నైజగుణం పోనిచ్చారు కాదు! ఒంటె ఆకారంలో ఉన్న మేఘం ఇప్పుడు రెండు కొండ లుగా మారిపోయింది. అది చూస్తున్నా! వేరేగా మిమ్మల్ని చూడనక్కరలేదు. ఏనాడో మీ ప్రతిరూపు నాలో కలిసిపోయింది.” నోరంతా విచ్చుకొని నవ్వింది.

“అలా నవ్వకు, కళ్ళు చెదిరిపోతున్నాయి. ఇంత అందాన్ని నేను భరించలేనేమో ననిపిస్తూంది. ఇక ఒక్క క్షణం నీవు లేకుండా నేను ఉండలేను.

“అందుకే వచ్చా మీ నాన్నని నిన్ను నా కివ్వమని అడగడానికి” అంటూ అడుగు ముందుకు వేశాడు.

“హాల్ట్! అక్కడే ఉండండి. ఇది తోట. ఆ మూడు ముళ్ళు బిగించేదాకా చెయ్యి పొడుగు దూరంలో ఉండాలి, మాస్టారూ!”

“ఇండియన్ బుద్ధి పోనిచ్చావు కాదు.” నిరాశగా కూర్చుంటూ అన్నాడు. తిరిగి ఇలా చెప్పాడు: “మామ య్యను రాయబారిగా పంపా మీ నాన్నగారి దగ్గిరికి.” కాలు చాపి ఉష కాలుమీద రాస్తూ.

విద్యుత్తు ప్రవహింపచేస్తున్న ఆ కాలును చూస్తూ, “సిగ్గు వచ్చింది కాబోలు మాస్టారికి” అంది.

“కాబోయే పెళ్లికొడుక్కి ఆమాత్రం ఉండద్దూ సిగ్గు” అన్నాడు.

కళ్ళూ, కళ్ళూ కలుసుకొని నవ్వుకొన్నాయి. నోరూ నవ్వింది. మనస్సు నవ్వింది.

• • •

రాత్రి భోజనాల దగ్గిర ఉష నాన్నగారు ముభావంగా ఉన్నారు. రోజూలాగ లేరు నవ్వుతూ, నవ్విస్తూ, అమ్మగారిని ఉడికిస్తూ. అన్నాల దగ్గిరే లోకాభి రామాయణం అంతా ముగిస్తారు. వారికి వచ్చిన వాదనలలో తండ్రీ కూతుళ్లు ఒకటి. ఉష తల్లి జానకమ్మను ఒక్కదానిని చేసి ఓడిస్తారు. తను ఓడి పోయినందుకు చిన్నబుచ్చుకోదు. మనసారా నవ్వుతూ, “చూడు నాయర్” అంటుంది సాయంగా నాయర్‌ను పిలుస్తూన్నట్లు.

నక్షత్రాల్లా అక్కడక్కడ ఉన్న పళ్ళు బైటపెట్టి నవ్వుతూ నాయర్, “పోనీలేఅమ్మా! చిన్నబాబుగారు హైదరాబాదునుండి రాగానే ఎటూ పెద్దఅయ్యగారు, ఉషమ్మ ఓడిపోతారు ప్రతిదాంట్లోనూ” అంటాడు.

ఉష నాన్నగారు పార్వతీశంగారు తిరుపతిలో పేరు తెచ్చుకొన్న లాయరు. ఉషతల్లి జానకమ్మ, జానకిగా భర్త ఇంటికి వస్తూ బోలెడంత ఆస్తి తెచ్చింది. కూతురుచేత వంట చేయిస్తారు అని నాయర్‌ని కూడ


# టెన్‌బి

## పైలెట్ స్విచ్

మరియు

## ఆక్సెసరీలు

మేలురకపు సర్వీసుకు,
పనిసేతకు ఉత్తమమైనవి

### టెరిలిన్‌కు ఏజంట్లు కావలెను

ఆధునికమైన డిజైను, మనోహరమైన రంగులలో 100% శుద్ధమైన టెరిలీన్ షర్టు గుడ్డ ముక్కల అమ్మకమును పెంపొందించు టకు కమిషను మీద లేక నెలకు రు. 400/—ల వరకు జీతం మీద ఏజెంట్లు కావలెను. ఉచిత బహుమతి స్కీముకు, రు. 30/—ల ఖరీదయే 2 టెరిలీన్ షర్టు గుడ్డ ముక్కల శాంపిల్ పెట్టెకు వ్రాయండి.

**NEW YORK TRADERS (A.P.W.-30)**
**Post Box 1876, Delhi-6.**

### డాక్టర్ వృత్తి చేయండి!



ఇంట్లో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస్థనుంచి హోమియోపతిలో మూడు అత్యున్నతమైన డిగ్రీలు **M.D.H., M.Sc. (Homoeo)** *Gold Medalist.* పొందండి. పేరు, డబ్బు గడించండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కొరకు వ్రాయండి.

**INDIAN HOMOEOPATHIC COLLEGE.**
**(M.A.P.) P.B. 89, Jullundur City.**

### కుట్టుపని నేర్వండి



గురువు లేకుండా అన్నిరకము లను స్వయంగా కత్తిరించి కుట్టుటకు 384 పేజీల, 400 బొమ్మల పుస్తకం రు. 8/— బట్ట ఏమీ వృథా పోకుండా కత్తిరించుటకు 352 పేజీల, 2 వేల బొమ్మల 160 ప్లేట్ల పుస్తకం రు. 10/—. 2 తెలుగు వి.పి. అదనం.

**జి.పున్నారావుచౌదరి,** ఆముదాలపల్లె పోస్టు, (వయా) బంటుమిల్లి, బందరు తాలూకా.

అత్తోతో కలిపి పంపారు జానకి తల్లిదండ్రులు.

ఇద్దరు బిడ్డ లను కని జానకి జానకమ్మగా మారింది. పెద్దవాడు రవి ఇంజనీరింగు నాల్గవ సంవత్సరం చదువుతున్నాడు. చిన్నది ఉష పి.యు.సి. పబ్లిక్ పరీక్ష వ్రాసింది. ఏ చీకూ చింతా లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు పార్వతీశం దంపతులు.

"జానీ! ముగ్గురు కొడుకులను, ఒక్క కూతుర్ని ఇవ్వమని ఏనాడో అప్లికేషను దాఖలు చేశాను కదో! ఒకే ఒక పుత్రరత్నాన్ని, ఒక్క కూతురు ముత్యాన్ని మంజూరుచేసి ఊరుకొన్నావు. నీకు న్యాయంగా ఉందా?" అని బుజాలు ఎగరవేస్తూ నవ్వుతారు పార్వతీశంగారు.

"చాల్లెండి మీ నవ్వు! అలా పిలవవద్దని ఎన్నిసార్లు చెప్పాలి మీకు. ఇంత వయస్సు వచ్చినా..." కోపంగా చూస్తుంది.

"చూడమ్మా, రవి తల్లికి కోపం వచ్చింది." కన్నులు ఎగరవేస్తూ పార్వతీశంగారు.

"సరిగ్గా నలుగురికే ఎందుకు అప్లికేషన్ పెట్టావు నాన్నా?" అంటుంది ఉష, తనకొక చెల్లి, తమ్ముడు లేనందుకు బాధపడుతూ.

"పెద్దవాడు ఇంజనీరు. రెండోవాడు సిపాయి. మూడోవాడు డాక్టరు. నాలుగోది కూతురికి పెండ్లిచేసి తొందరగా తాతనవుదా మనుకొన్నా! నా ఆశలన్నీ వమ్ముచేసింది రవి తల్లి" అంటారు పార్వతీశం.

"మరి నాన్నా, లాయరు వద్దా?" అంటుంది ఉష.

"ఎందుకూ? సగం అబద్ధాలతో జీవించాలి వాడు. నా కొడుకుని చచ్చినా లాయర్‌గా చేయను!" ఎత్తిపొడుపుగా అంటుంది అమ్మ.

"మహ నాలుగోవాడు ఉన్నట్టు! కనినట్లు!" బుజాలు ఎగరవేస్తారు పార్వతీశం.

"లేనివాళ్లకోసం పోట్లాడుకొంటున్నారు. నిజంగా ఉంటే ఎలా ఉండేదో?" ఊహించుకొంటూ అంటుంది ఉష.

ఈ విధమైన ఛలోక్తులతో, ఆ రోజు సంగతులతో ఒక్క గంట అయినా గడుపుతారు భోజనాల బల్ల దగ్గర.

* * *

ఉష ఏమేమో అనుకొంది. పెళ్లి జరిగిపోయినట్టే భావించింది. కాని నాన్నగారి తీరు చూస్తూంటే భయంగా ఉంది. మాస్టారు సంగతి ఏమీ ఎత్తలేదు అనుకొంది. అన్నం సయించటం లేదు. తల భారంగా ఉంది. చెయ్యి ప్లేట్లోనే కడిగివేసింది, ఆకలిగా లేదంటూ.

"అదేమిటే, ఉషా! పరీక్షల గొడవల్లో సరిగ్గా ఇన్నాళ్లు అన్నమే తినలేదు. బొత్తిగా అన్నం తగ్గించి వేస్తున్నావు. పి.యు.సి.కే ఇలా అయితే డాక్టరు చదువు ఏమి చదువుతావో? ఏమి చదువులో ఏమిటో?" అంది జానకమ్మ.

నిద్రవస్తూందని పైన ఉన్న గదిలోకి పోయింది. తలనొప్పిగా ఉంది. జ్వరం వచ్చినట్టుంది. నాయర్ గదిలో తలనొప్పి మాత్రలు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి. తెచ్చుకొందామని మెల్లిగా దిగింది. వంటగది పక్కనే నాయర్ గది. పార్వతీశం గారి గదిలో ఇంకా లైటు

# తీరిన సమస్య

వెలుగుతూంది. జానకమ్మ మంచంమీద పార్వతీశంగారి కాళ్లవైపు కూర్చొని ఉంది కాళ్లు పట్టుతూ. వారి మాటల్లో ఉష పేరు వినవచ్చింది. వెళ్లేదల్లా ఆగి చెవులు రిక్కించి వినసాగింది.

"గట్టిగా చెప్పేశా ఆశలు పెట్టుకోవద్దని, మరి అడగకుండా. చిన్నది. అప్పుడే పెళ్లేమిటి! పి.యు.సి. కాగానే ఎమ్.బి.కి పంపిస్తా. నా ఫ్రెండ్ ఒకరు పి.యు.సి.లో క్లాసు రాకపోయినా సీటు తప్పక ఇస్తానని ప్రామిస్ చేశాడు. అది డాక్టరు కావాలి. తరవాత ఓ పెద్ద ఆఫీసర్‌కిచ్చి పెళ్లిచేస్తా. మామూలు బడి పంతులుకు ఇచ్చి చెయ్యను! మంచిపని చేశాను కదూ!" అని అడిగారు భార్యను.

"మన ఉషకు ఇష్టమేమో! మేష్టారు అంటే బలే ఇదిగా... ఇష్టంగా ఉంటుంది!'

"మాస్టర్లంటే శిష్యులందరికి ఇష్టమూ, ప్రేమా ఉంటాయి. మా మేష్టర్లు అంటే నాకు ఇప్పటికీ ప్రేమ! మరి నీవేమంటావు?"

"నాది ఏముంది? తండ్రీ కూతుళ్ల ఒహాటీ! మీ ఇష్టమే నా ఇష్టం" అంది జానకమ్మ తేలుస్తూ.

"నీవు మంచిపెళ్లానివే! నా మాట ఎప్పుడూ కాదనవు." నోటి నిండుగా అన్నాడు.

"మీ మాట ఎప్పుడూ వింటూంటే మంచి, లేకుంటే గయ్యాళి పెళ్లాము! అంతేగా మీ సంగతి! మా పట్టుదల ఎవ్వరికి తెలియదు లెండి!" సంతోషం లోన దాచుకుంటూ పైకి అలా అంది.

ఇక వినవలిసినది ఏమీలేదని, భారంగా అడుగులు వేసుకుంటూ వెళ్లింది ఉష, వచ్చిన పని మరిచిపోయి. పక్కమీద వాలిపోయింది. వెలరాజు మబ్బుచాటుకు వెళ్లాడు.

వెల్లిగా తెల్లవారింది. నిన్నటికి, ఈ రోజుకు ఎంత భేదం! తన జీవితంలో ఈ రోజు లేకుంటే ఎంత బాగుండేది! నాన్నకు వారి యౌవనపు రోజులు జ్ఞాపకం చేసే ధైర్యం తనకుంటే! ... ఉంటే! లక్షాధికారి కూతురైన అమ్మకొరకు మామూలు గుమస్తా కొడుకైన నాన్న పడిన తాపత్రయం గుర్తు చేయగలిగితే! పిల్లలకు ఏదో మంచి చెయ్యాలనుకొంటారు పెద్దలు. ఆ మంచి క్రింద ఎంత నలిగిపోతారో కాస్త అయినా ఊహించరు.

"నాకు డాక్టర్ డిగ్రీకంటే మాస్టారే ఎక్కువ. మాస్టారే కావాలి" అని గట్టిగా చెప్పేయాలని ఉంది. కాని...కాని అడిగే అంత చనువు ఉన్నా, నాన్నగారంటే గౌరవంతో కూడిన భయం ఒక పక్కన ఎప్పుడూ కదులుతూనే ఉంటుంది.

అందరికి తెల్లవారినట్లే ఆలోచనలతో సతమతమవుతున్న ఉషకు, అనంత దూరాలలో ఉన్న చుక్కలు తమ వెలుగును లోకానికి ఇచ్చే ప్రయత్నంలోనే తెల్లవారింది.

ఒకసారి చీపురు పట్టుకొని మంగి, మరి ఒకసారి నాయర్ వచ్చి తొంగిచూసి పోతూాడు. ఇక లేవకుంటే అమ్మ వచ్చి నానా హడావిడీ చేస్తుంది. ఒళ్లు పట్టి చూసి జ్వరం వచ్చిందేమోనని డాక్టరుకు ఫోను చేస్తుంది. ఇప్పుడు అవన్నీ భరించే ఓపిక లేదు. లేవక తప్పదు అనుకొని కాలకృత్యాలకు ఉపక్రమించింది ఉష.

పార్వతీశంగారు పొద్దున్నే పోస్టుతో బయటికి వెళ్లారు. దినమంతా శరత్ నవల పట్టుకొని గడిపింది ఉష. కళ్లు చదివినదానిని మనస్సు అర్థం చేసుకోలేకుండా ఉంది. శరత్ నవలలోని ప్రతి ఒక్క నాయకుని పాత్ర మాస్టారికి సరిపోతుందనిపిస్తుంది.

మధ్యాహ్నం అన్నం సయించటం లేదని మజ్జిగ తాగింది. ఒకేవిధమైన దాహం వేస్తూంది. నీళ్లు ఎన్నిసార్లు తాగినా గొంతు ఎండుకు పోతూందని టేబుల్ మీద చిన్న జాడీలో నిమ్మకాయ ఊరగాయ ఉంటే జాడీతోసహా గదిలోకి తెచ్చుకొంది ఉష. ఏమి చేసినా చివరికి మనస్సు మాస్టారిమీదికే పోతూంది.

హాల్లోని గడియారం ఆరుగంటలు కొట్టింది. ఉష గదిలోని ఫోను మోగింది. నాన్నగారై ఉంటారని ఫోను ఎత్తింది.

"హలో!" అంది.

"ఉషా, నేను." అవతలి కంఠం మోహన్‌ది.

"మా. . స్టా. . రూ. . !" ఆ మూడు అక్షరాల్లోనే వేదన అంతా వెళ్లగక్కింది.

"ఉషా! నీతో చాలా మాట్లాడాలి. రేపు కపిలతీర్థం దగ్గిర పది గంటలకు వచ్చి కలుసుకో!" అన్నాడు తగ్గుస్వరాన.

"ఎలా?" నిస్సహాయంగా అంది.

"మనస్సు ఉంటే మార్గం! నీకై ఎదురు చూస్తూంటా."

"మాస్టారూ!"

అవతల క్లిక్‌మని పెట్టేసిన శబ్దం వినవచ్చింది ఉషకు.

మరి ఒక సమస్య వచ్చింది పడింది! అమ్మతో "పిక్‌నిక్‌కి వెళుతున్నాము మా ఫ్రెండ్సుతో" అని చెప్పాలి. అనుమానం లేకుండా ప్రవర్తించాలి. నిశ్చయించుకొంది ఉష. గతరాత్రి అంతా నిద్ర లేని కారణంగా మంటలుగా ఉన్న కళ్లు మూతలు పడుతున్నాయి. కాని మనస్సు నిద్ర పోనియ్యటం లేదు.

పార్వతీశంగారి గదిలో స్లీపింగ్‌పిల్స్ ఉన్నాయి. రెండు మాత్రలు చాటుగా తీసి దాచింది. ఒకటి వేసుకొంది. లాభం లేకపోయింది. రెండోదికూడ మింగింది. ఎప్పుడు నిద్ర పట్టిందో తెలియదు.

ఉషకు ఎక్కడో ఎవ్వరో పిలిచినట్లనిపించింది భారంగా కళ్లు విప్పి చూసింది. శరీరం తేలిపోతున్నట్టుంది. జానకమ్మ ఉష పక్కలో కూర్చొని ఉంది. దేనినో దీర్ఘంగా చూస్తూ నాయర్ టేబులు దగ్గిర నిలబడి ఉన్నాడు. వీళ్లందరిని కిటికీలోనుంచి తీక్ష్ణంగా పరీక్షిస్తున్నాడు భానుడు.

జానకమ్మను చూచి చిరునవ్వు నవ్వింది ఉష మామూలుగా. కాని జానకమ్మ చూపు మరల్చలేదు. ముఖం

> మీరు విజ్ఞులయితే నవ్వండి.
>
> —మార్షల్

ఛిట్లించి 'ఏమిటో అమ్మ దీర్ఘంగా ఆలోచిస్తోంది' అని అనుకొని అటువైపు తల తిప్పింది. రక్తం చల్లబడింది. ఉష గుండె చలిజ్వరం వచ్చినట్లు వణుకుతూంది. ఏముందీ అక్కడ? తలవైపు! చక్కటి ఫ్రేములో బిగించబడిన మాస్టారు కృష్ణమోహన్ ఫోటో!

ఫ్రేము ఊడదీసి ఆ ఫోటో కిందఉన్న తన ఫోటో పైకి పెట్టుదామనుకొని మరిచిపోయి అలాగే నిద్రపోయింది. కళ్లప్పగించి అలాగే ఉండిపోయింది ఉష!

ఒకరి తరవాత ఒకరు జానకమ్మ, నాయర్ కిందికి వెళ్లారు. ఉష లేచి ఫోటో బెడ్‌కింద దాచి కిందికి వెళ్లింది. అడుగులు తేలిపోతున్నాయి. కళ్లు తిరిగి తూలి పడబోయింది. గబుక్కున వచ్చి నాయర్ పట్టుకొన్నాడు.

"ఏమిటి తల్లీ!" అన్నాడు నాయర్.

"కళ్లు తిరిగినట్లయింది."

టేబుల్ దగ్గిర కూర్చున్న జానకమ్మ కళ్లు ఎత్తి ఆత్రంగా చూచి, "తొందరగా ముఖం కడుగు, టిఫిన్ తిందువు గాని" అంది.

ముఖం కడుగుకొని టిఫిన్ తింటూ 'ఎలాగ అమ్మని అడిగేది? ఈ పరిస్థితుల్లో పిక్‌నిక్‌కి పోతానంటే నమ్ముతుందా!' అని ఆలోచిస్తూ పరధ్యానంగా టిఫిన్ ముగించింది. కాఫీ తాగుతుంటే డోకు వచ్చినట్టుండి, టేబుల్ దగ్గిరే వాంతి చేసింది. జానకమ్మ, నాయర్ ఇద్దరూ వచ్చి పట్టుకొన్నారు.

నోరు పుక్కిలించి ఊసిన తరవాత ముఖం కడిగి, మెల్లిగా నడిపించుకుంటూ పైకి తీసుకొనివెళ్లి, పడుకోబెట్టారు.

నీరసంగా కళ్లు మూసుకొంది ఉష. ఆందోళన పడిపోయింది జానకమ్మ. నిన్ననగా పార్టీతో ఊరు వెళ్లిన పార్వతీశంగారు ఇంకా రాలేదు.

అప్రయత్నంగా తలుపు మూలన ఉన్న చింతకాయల కుప్పమీద పడింది జానకమ్మ దృష్టి.

"ఉషా!!" మెరుపు మెరవకుండానే ఉరిమినట్టుంది జానకమ్మ గొంతు.

తుళ్లిపడి చూచింది ఉష. "చింతకాయలు తింటున్నావా?" కరుకుగా అంది. ఇంతవరకు అలాటి అమ్మ కంఠస్వరం వినలేదు. ఉష తెల్లబోయి చింతకాయల వైపు, జానకమ్మవైపు చూచింది.

ఎవ్వరికి తెలుసు పులుసులోకని ఏరుకొనివచ్చి మంగి అక్కడ దాచుకొందని?

"నేను తినలేదమ్మా!"

ఎత్తిన చెయ్యి కిందికి దించింది "అమ్మా" అన్న నాయర్ అరుపు విని.

జానకమ్మ, నాయర్ ఒకరినొకరు చూచుకొని బయటికి వెళ్లారు. జానకమ్మ తీవ్రంగా ఏదో అడుగుతూంది నాయర్‌ను. జానకమ్మకు నచ్చ చెప్పుతున్నాడు నాయర్. వారి మాటలేమీ అర్థం కావటంలేదు ఉషకు. కాని నాయర్ ఏదో చూచినట్టు చెప్పుతున్నాడు.

అంతలో కిందినుండి "రవితల్లీ" అని అరుచుకుంటూ పైకి వస్తున్నారు పార్వతీశంగారు.

"ఏమిటే, గూడుపుఠానీ చేస్తున్నారు ఇక్కడ!" మామూలు హాస్యధోరణిలో అన్నారు పార్వతీశంగారు.

భర్తను చూడగానే గూడు కట్టుకొన్న దుఃఖం అవమానం, క్రోధం అన్నీ పెల్లుబికి పైకి వచ్చాయి ఒకేసారి. ఏడుస్తూ కాళ్లకు చుట్టుకొనిపోయింది జానకమ్మ.

ఏమీ అర్థంకాక బిత్తరపోయి నాయర్‌వైపు చూశారు. నాయర్ కళ్లనుండి నీరు ధారగా ప్రవహిస్తోంది. పైగుడ్డతో ముక్కు చీదుకొని ఉష ఉన్న గదిలోకి వెళ్లాడు. కీడును శంకించింది మనస్సు. "జానీ!! ఏమిటి! ఏమైంది?" లేవనెత్తుతూ అన్నాడు.

"నన్ను క్షమించండి!" వెక్కిళ్ల మధ్య అంది.

"నిన్నా? దేనికి? విడమరిచి చెప్పు చంపక." పిడుగు ధ్వనించే కంఠంతో అన్నారు.

"ఉష, ఉషలాటి కూతుర్ని కన్నందుకు నన్ను క్షమించరూ?"

ఆమె మాటలు అర్థంకాక భుజాలుపట్టి ఊపాడు అసహనంగా.

"ఉషకు వాంతులండీ!" అంది ఎలా చెప్పాలో తికమక పడుతూ.

"వాంతులా! విరేచనాలు కూడానా? ఊళ్లో బాగోలేదు! డాక్టర్ని పిలిపించావా?" అడ్డంగా ఉన్న జానకమ్మను తొలగిస్తూ గదిలోకి పోబోయారు పార్వతీశంగారు.

చటుక్కున చెయ్యి అందిపుచ్చుకొని, "డాక్టరును కాదండీ! ఆ కొంపలు ముంచే మాస్టార్ని పిలవండి ముందు" అంది.

క్షణంసేపు కనుబొమ్మలు ముడుచుకొని విడిపోయినవి. పిడికిళ్లు బిగించాడు గట్టిగా. పిడికిలిలో ఉన్న జానకమ్మ చేయి నలిగిపోయింది. భర్తను చూచి భయపడింది. వెంటనే తల్లి మనస్సు మేలుకొని గిజగిజలాడిపోయింది.

అచేతనంగా ఉన్న భర్త భుజంమీద వాలిపోయి కోపం తగ్గించుకోమన్నట్టు ఒకచేత్తో భర్త ఛాతీమీద రాస్తూ ఎన్నో విన్నపాలు విన్నవించుకొంది.

పిడికిళ్లు విడివడ్డాయి. "దాని జన్మకు కారకుణ్ణి నేనే కదా, జానకీ!" అన్నారు చివరికి. వచ్చినవాడు వచ్చినట్లే వెళ్లిపోయాడు కారులో.

ఉషకు జరుగుతున్నదేమిటో, జరగబోయేదేమిటో ఊహకు కూడా అందలేదు. దారి తెలియక పెనుతుఫానులో చిక్కుకున్నట్టుంది. ఎంతోసేపటికి తళుక్కుమని మెరిసింది. ఉరుము ఉరమకనే తలమీద పిడుగు పడింది. 'కెవ్వు'మని కేకవేసి దగ్గిరలోనే ఉన్న నాయర్ గుండెల్లో తల దాచుకొంది.

"భయపడకు తల్లీ!" అని చెప్పుతున్నట్టు నాయర్ ఉష వీపు నిమురుతూ మౌనంగానే ఓదార్చాడు.

ఉష ఏడ్పు తగ్గిన తరవాత "ఏ అఘాయిత్యమూ చేయకు, చిన్నతల్లీ! అంతా సవ్యంగానే జరుగుతుంది" అన్నాడు ఉషను చిన్నప్పటినుండి తన చేతులమీదుగా పెంచిన నాయర్. ఏడుస్తూనే నిద్రపోయింది ఉష. నిద్రలో బెక్కుతూనే ఉంది.


* * *

అగాధంలోకి ఎవరో బలవంతంగా తోస్తున్నారు. తోస్తున్నవారిని విడిపించుకోవాలని పెనుగులాడుతూంది. విదిలించివేస్తూ కళ్లు తెరిచింది ఉష.

బలవంతంగా ఉషను ఎత్తి కూర్చోపెట్టుతున్నాడు మోహన్! పూర్తిగా మెలుకువ వచ్చింది. మోకాళ్లు ముడుచుకొని పరిగ్గా కూర్చొంది. కళ్లు మూసుకొని పోతున్నాయి. తెరిచి ఉండచడానికి ప్రయత్నం చేస్తోంది. గట్టిగా ఒక్కసారి కళ్లు సులిమి తెరిచిఉంచింది. దగ్గిరగాఉన్న మోహన్‌ను స్పష్టంగా చూసింది. తెల్లటి రెండు చెంపలమీద ఎర్రటి చారలు. కందిపోయి ఉన్నాయి బుగ్గలు....విస్ఫులింగాలవలె ఉన్న కన్నులలో నుండి జ్వాలలు వచ్చి తనను దహించివేస్తున్నాయి. 'ఇంతవరకు అనుభవించిందిచాలు! మాస్టారు వేసే ప్రశ్నలతో, అవమానంతో నా తల బద్దలుకాక మునుపే భూమాతా నన్ను నీలో చేర్చుకో' అని మనసారా వేడుకొంది ఉష.

పెనుగాలి తాకిడికి ఏ ఆధారములేని లతలా అల్లల్లాడిపోతున్న ఉషను, మత్తుగా జోగుతున్న ఉషను చూచి మోహన్ హృదయం ఆక్రోశించింది. కాటుక అంతా కన్నీరు కడిగివేయుగా అప్పుడే పాలతో కడిగి శుభ్రపరిచినట్లుంది. కాని మోహన్ని అంతవరకు కోటి ప్రశ్నలు తేనెటీగల్లాగ ముసిరి బాధిస్తున్నది. పవిత్రత గోచరింపజేసే ఆ కన్నులు చూడగానే ఎక్కడివి అక్కడే ఎగిరిపోయాయి.

తన్నుతాను నిలదొక్కుకొని మోహన్, "ఉషా,




చిత్రం—వి. కోటేశ్వర్ (హైదరాబాదు.20)

నాకు తెలియకుండగానే ఇ...ది ఎలా జరిగింది, ఉషా! ఎలా జరిగింది?" అని ఎంతో మామూలు విషయం లాగ ప్రశ్నించాడు.

మాటలు రాక మూగపోయింది. ఒక్కచూపు చూసింది. ఆ ఒక్క చూపులో ఎన్నో ప్రార్థనలు నీవే దిక్కు అంటున్నాయి. చివరికి ఏమో అన్నట్లు వణుకుతున్న కింది పెదివి విరిచింది.

'నా ఉష దేవత! ఏదో, ఎక్కడో పొరపాటు జరిగి ఉంటుంది. ఇప్పుడేమి అడిగి బాధించకూడదు. నా హృదయాన్ని ఆక్రమించుకుంది. ఉష ఎలాటిదైనా నా చేతులారా అక్కడనుండి కదల్చలేను. మరి ఒక ఉషకు ఆ స్థానాన్ని ఇవ్వలేను! మనస్సులో కూడా పాపు తలంపు ఎప్పుడూ తలపలేదే! పవిత్రమైన బంధాన్ని కోరాను. ఇప్పుడు నేను ఏమి చెయ్యాలి? దానికి నేను బాధ్యుడను కాను. కాను! కాని నేను కాదంటే ఉషను ఎన్నివిధాల బాధిస్తారో! ఉషా, నీమీద నాకేమి కోపం రావటంలేదే! అత్యున్నత ప్రేమకు క్షమాగుణము ఉంటుంది. ఇదే కాబోలు!' ఇలా మనస్సులో మథనపడుతూ ఒక్క ప్రశ్న వేయకుండా

ఉండలేకపోయాడు మోహన్. ఉష పాదాలమీద చెయ్యి వేస్తూ "ఎవ్వరినైన ప్రేమించావా?" అన్నాడు. గుండెను చీల్చివంత బాధ కలిగింది ఉషకు. బాధను అణుచుకొంటూ లేదు అన్నట్టు తల అడ్డంగా ఊపింది.

ఉషవైపు అలాగే చూస్తూ ఉండిపోయాడు మోహన్.

అంతలో పార్వతీశంగారు తలుపు దగ్గిరికి వచ్చి ఇలా అన్నారు గంభీరంగా: "మోహన్! కళంకంలేని నా ఇల్లు మీ పాపాన్ని ఎక్కువసేపు భరించలేదు! సిద్ధంగా ఉన్నారా?"

ఉష తల మోకాళ్లమీద ఆనించి సన్నగా ఏడుస్తూంది. పెద్దగా ఏడవడానికి భయపడింది.

• • •

మోహన్ గదినుండి పెట్టె బెడ్డింగు తెప్పించి ఇంటికి తాళాలు వేసి, కారులో అందరు అప్పటికప్పుడు హైదరాబాదు ప్రయాణమై పోయారు.

వెనక సీట్లో మోహన్, ఉష కూర్చొన్నారు. దారిలో ఒకసారి ఉష వాంతి చేసింది. మోహన్ స్వయంగా ముఖం కడిగించి, నీళ్లు తాగించాడు. పార్వతీశం, జానకమ్మగార్లు సీటులోనుండి కదల లేదు. ఒక్క మాట అయినా మాట్లాడలేదు.

రాత్రి అంతా ప్రయాణం చేస్తూనే ఉన్నారు. కూర్చునే ఊగుతూ నిద్రపోతూంది ఉష. మెల్లిగా పట్టుకొని తొడమీద పడుకోపెట్టుకొన్నాడు మోహన్.

ఎనిమిది గంటలకుఅంతా హైదరాబాదు చేరు కున్నారు. కారు తిన్నగా రిజిస్ట్రారు ఆఫీసుకు పోయి ఆగింది.

ఆఫీసు ముందు నిలుచున్న ఉష అన్న రవి పరిగెత్తు కుంటూ కారు దగ్గిరికి వచ్చాడు. "అమ్మా" అంటూ చెయ్యి పట్టుకొని కారునుండి దింపాడు జానకమ్మను.

## తీరిన సమస్య

జానకమ్మ కళ్లు కాలవలు కట్టాయి. "ఊరుకో, అమ్మా! శుభ సమయంలో కన్నీరు దేనికి?" కర్చీఫ్‌తో అమ్మ కన్నీరు తుడిచాడు రవి.

పార్వతీశంగారివైపు చూచి, "నాన్నా, మీరు ఫోనులో చెప్పినట్లు అన్ని ఏర్పాట్లు చేశా" అన్నాడు.

తండ్రీ కొడుకులు ఆఫీసులోకి వెళ్లారు. పది హేను నిమిషాలకు తిరిగివచ్చి మోహన్, ఉషలను తీసుకొని వెళ్లి సంతకాలు చేయించారు.

హోటలుకు తిరిగి వెళ్లే దారిలో "ఇంతకూ రిజిస్టరు పెళ్లి వ్రాసిఉంది దీని మొహాన" అని నిట్టూర్పుతో అంది జానకమ్మ.

"భగవంతుడు వ్రాసిన రాతలను మనుష్య మాత్రులు మార్చగలరా! మన పిచ్చిగాని'' అన్నాడు తండ్రి.

"ప్రకృతినే గెలిచామని గర్వపడే మానవులు ఎప్పటి కప్పుడు ఓడిపోయి అదృశ్యశక్తి ముందు తలలు వంచు తూనే ఉన్నారు అనాదినుండి. అదే దైవశక్తి!"అన్నాడు ఇంజనీరు అబ్బాయి.

ఈ మాటలన్ని మౌనంగానే భరిస్తూ వస్తున్నాడు మోహన్. ఉషకు అంతా అయోమయంగా ఉంది. 'తన్నితే బూరెల గంపలో పడినట్లయింది తన పని. ఇంతకూ ఆ బూరెలు తినే ప్రాప్తం ఉందో లేదో' అనుకొంది ఉష.

అంతా డబుల్ రూములో దిగారు. మునుపటి అంత కఠినంగా లేరు తల్లితండ్రులు. స్నానాలు ముగించి, తల్లి, తండ్రి, కొడుకులు బయటికి వెళ్లి పోయారు.

సరిగ్గా ఒక్క గంట చన్నీళ్లతో స్నానం చేసింది ఉష. తెల్లటి దుస్తులు వేసుకొంది. మోహన్ స్నానం చేసి వచ్చేలోపల ఉష హాయిగా, ప్రశాంతంగా నిద్ర పోతూంది, అప్పుడే తల్లి గర్భంనుండి బైటికి వచ్చి స్నానానంతరం నిద్రపోయే కొత్త పాపాయిలాగ.

'పసిపాపలకు పాపం అంటదు! ఉహూఁ అంటదు! పాపాయి వంటిది నా ఉష!' అనుకొన్నాడు మోహన్. ఎంత ప్రశాంతంగా ఉందామనుకొన్నా తనలోని పురుషుని అహంకారం ఎదురు తిరుగుతుంది. ముఖ్యంగా ఉష తన భార్య అయిన దగ్గిరనుండి.

చిరుగాలికి మందంగా అటు, ఇటు ఊగే పైరులాగ తలంటి పోసుకున్న కేశాలు ఫాను గాలికి ఎగురుతున్నాయి. ముఖంమీద చిందర వందరగా పడి ఉన్నాయి. మబ్బుల చాటునుండి తొంగిచూసే చంద్రబింబంలాగ ఉంది ఉష మోము.

లేవ బుద్ధి కాలేదు మోహన్‌కు. మాస్టారి బుర్ర పనిచేయటం మొదలు పెట్టింది. రెండు దీర్ఘమైన గంటలు గడిచాయి. అలాగే ఉష పక్కలో కూర్చుని ఉన్నాడు మోహన్. అతని ఆలోచనలన్నీ ఒక దారిని వచ్చాయి. ఉష పక్కకు ఒత్తిగిలింది. ఇక ఉండలేక పోయాడు మోహన్.

టవలు కూజా నీళ్లతో తడిపి ఉష ముఖాన్ని తుడి చాడు. ఏ లోకాలనో చూస్తున్నట్టుంది ఉష! ఉషను లేపి చల్లటి నీళ్లు ఇచ్చాడు. యాంత్రికంగా అన్న చెప్పి నట్టు చేసింది.

తలమీద కృష్ణవర్ణ కేశాలను సరిచేస్తూ బుజ్జ గిస్తున్నట్టు అడిగాడు.

"ఉషా, ఎందుకు అంత నిద్రపోతున్నావు?"అన్నాడు. గడ్డం పట్టుకొని పైకెత్తి కళ్లల్లో కళ్లు పెట్టిచూస్తూ, "ఏమైన స్లీపింగ్ టాబ్‌లెట్స్ వేసుకొన్నావా?" అన్నాడు లాలనగా.

ఉషకు రెండు గంటల నిద్ర బాగానే పనిచేసింది. "అవును." భయంభయంగా అంది.

"ఎన్ని? ఒకటా? రెండా?" రెండువేళ్లు చూపిస్తూ అడిగాడు.

"ఒకటి వేసుకొంటే నిద్ర పట్టలేదు ఆ రాత్రి. రెండోది కూడా వేసుకొన్నా!" నసుగుతూ చెప్పింది.

మోహన్ కళ్లు తళుక్కుమని మిలమిల మెరిశాయి. కళ్లు పెద్దవి చేస్తూ, "మరి. మార్నింగ్ సిక్‌నెస్ ఎప్పటినుండి?" అని ఒత్తి పలికాడు.

"అంటే?"

"అదే వేవిళ్లు అంటున్నారే అది" అన్నాడు మోహన్ నవ్వు దాచుకొంటూ.

నల్లగా మాడిపోయింది ఉష ముఖం. వణుకు తున్న పెదవులతో, తడబడుతున్న నాలికతో, "నిన్నటినుండి"అని నూతిలోనుండి పలికినట్లు అంది.


మంచుతెర ఒక్కసారి విడివడినట్లైంది.

"హాయ్! ఉషా! ఆహా!. . . .ఆహహ. పిచ్చి ఉష! హహ. నా ఉషా. ." కడుపు పట్టుకొని నవ్వుతున్నాడు. బిగ్గరగా ఆపకుండా నవ్వుతున్నాడు.

భయానికి మంచానికి అతుక్కుపోయింది ఉష. నవ్వు ఆపి "ఉషా, మై వైఫ్! మై చైల్డ్‌వైఫ్"

వెలకు చిక్కే వినాయకుడు

ఫోటో—జి.వి. సత్యనారాయణరావు (హైదరాబాదు-1)



# రేడియోలో విన్నది

ఇది ఒక కథ. పాఠక శ్రోతలు అందరూ వినదగిన కథ. వివరిస్తాను.

"నిరంకుశురాలు అయిన ఒక యజమానురాలి క్రింద ఎక్కడా దిక్కులేని 'అనాథ' అయిన ఒక పని మనిషి ఉండేది. చాలా కాలానికి ఆ యజమానురాలి కొడుకు వివాహమయి, కోడలు కాపరానికి వచ్చింది. యజమానురాలు పెట్టే బాధలు భరించలేక, బయటికి వెళ్ళే వీలులేక, కనీసం చెప్పుకొనే దిక్కు అయినా లేక లోలోనే ఏడిచే ఆ పనిమనిషికి కొంత ఊరట లభించింది. కారణం? కొత్తగా వచ్చిన ఆ కోడలు తన బాధలు తీరుస్తుందని కాదు. కాని తనకు చెప్పుకునేందుకు ఒక దిక్కు అయినా ఉంది కదా అని. అత్త పెట్టే బాధలు కోడలితో చెప్పుకొంటే కొంత సానుభూతి అయినా లభిస్తుందని ఆ పనిమనిషి ఊరట.

"ఆలాగే ఇన్నాళ్లూ రేడియోలో (ఆకాశవాణిలో) ఏమి ప్రసారమైనా వినడం తప్ప వేరే గత్యంతరం లేదనుకున్న మాకు మీరు ప్రవేశపెట్టిన 'రేడియోలో విన్నది' శీర్షిక ఎంతో సంతోషప్రదమైంది" అంటారు శ్రీమతి ఎస్. నిర్మలాదేవి (నందిగ్రామం).

ఇది ఒక కథ అని ముందే చెప్పాను. అది అలా ఉంచుదాము. శ్రీమతి నిర్మలాదేవి లేఖలోని తదితర అంశాలు వీలువెంబడి మరొకసారి ప్రస్తావిస్తాను.

## కార్మికులు ఎవరు?

కార్మికులు ఎవరు? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం సులభం కాదు. అయినా శ్రీ వి. దేవేశ్వరరావు (నాశ్త్రైరు) ఏమంటారో తెలుసుకొందాము.

"కార్మికుల కార్యక్రమాన్ని ఎంతమంది కార్మికులు, అసలు కార్మికులు అన్నవారు ఎవరైనా వింటున్నారా? కారణం — పగలు 12—30 గంటలకు ఇంటివద్ద ఎంతమంది ఉంటారు? అయితే రేడియో వారి ఉద్దేశం ఒకటై ఉంటుంది. ఇళ్లవద్ద ఉండే స్త్రీలు ఇంటి పనులు, వంట పనులు చేస్తూ ఉంటారు కనుక వాళ్ళుకూడా కార్మికుల క్రింద లెక్కనేమో!" అంటారు ఆయన.

ఎందుకు కాకూడదు?

శ్రీ దేవేశ్వరరావు ఇంకా ఇలా వ్రాస్తున్నారు: "సాధారణంగా ఆదివారం సెలవుదినం కనుక నూటికి 90 మంది ఇంటి వద్దనే ఉంటారు. అటువంటి దినాన ఏ పాత సంగీతమో పెట్టి తల బద్దలు కొడుతుంటారు."

వినకపోతే ఆలాంటి ప్రమాదం ఉండదు కదా?

## ఎన్నికకు అవకాశం

సంగీతం అంటే జ్ఞాపకం వచ్చింది—ఈమధ్య తెలుగు సినిమా సంగీతానికి ఉభయ కేంద్రాలలోను (హైదరాబాదు, విజయవాడ) జరుగుతున్న అన్యాయం గురించి, ముఖ్యంగా ఒక్క అంశం గురించి శ్రీ ఎమ్. పి. వి. జోషి (గుంటూరు—2), శ్రీ కె. ఎన్. నారాయణ (అనకాపల్లి) వ్రాస్తున్నారు.

"తెలుగు సినిమా పాటల పరిస్థితి రానురాను మరీ అధ్వాన్నంగా తయారవుతున్నది. పెట్టారంటే అతివృష్టి, పెట్టకపోయారంటే అనావృష్టిగా తయారవుతున్నది. ఈమధ్య విజయవాడ, హైదరాబాదు కేంద్రాలవారు ఒకేసారి తెలుగు పాటలు పెట్టుతున్నారు. ఎవరి పాటలు వినాలి? ఎవరి పాటలు మానేయాలి? అక్టోబరు 3 రాత్రి 7—45 గంటలకు, 10 రాత్రి 7—45 గంటలకు అలాగే జరిగింది. ఇకముందు ఇలా చేయకుండా ఉండగలరని ఆశిస్తాను" అంటారు శ్రీ జోషి.

ఏది బాగుంటుందని ఆశించడానికి అవకాశం ఉంటే ఆ కేంద్రం కార్యక్రమం వినడానికి ఒక అవకాశం కల్పించినందుకు కృతజ్ఞత చూపాలేమో?

## తప్పు కాకపోవచ్చు

అక్టోబరు 5 రాత్రి ఉభయ కేంద్రాలు ప్రసారం చేసిన నాటిక 'ఖాదీ' లో ఒకే ఒక అంశం గురించి శ్రీమతి సుహాసినిరెడ్డి (పెనగలూరు), శ్రీ ఎ. పి. వి. కాశీపతి (తెనాలి), శ్రీ డి. శ్రీనాథరావు (హైదరాబాదు—20) వ్రాస్తున్నారు.

ఆ నాటికలో సైనికుడు ఖాదీని "ఎవరు నీ పేరు?" అని ప్రశ్నించాడట. ఏమిటీ వైపరీత్యం అంటారు వారు.

తప్పు లేదేమో? "క్ర ఒకడు" అయితే "పేరు ఎవరు" కావచ్చు.

## 'వర్ణక్రమం'

"ఉత్తర హిందూస్థానంలోని ప్రతి కేంద్రంవారు

---

అంటూ రెండు చేతులతో ఎత్తి గిరగిరా తిప్పి మంచం మీద దబీమని పడేసి జుట్టు పట్టుకొని తలను వెనక్కి వంచి ముద్దులతో నింపేస్తున్నాడు ఉషను. ఏ భర్తా తన భార్యకు అన్ని ముద్దులు ఒక్కసారి పెట్టుకొని ఉండడు. ముద్దుల వర్షం ఆగింది. రెండు చెంపలను చేతులమధ్య ఇరికించి, "ఉషా, ఇక నిన్ను బాధించను. నేనే అంత బాధ పడ్డాను. మరి నువ్వు.. నువ్వు ఎంత బాధ భరించి ఉండాలి" అన్నాడు ప్రేమగా మెత్తగా.

ఉషకు ధైర్యం బలం వచ్చాయి. "ఏమిటి మేష్టారూ?" అంది.

"ఏమి జరిగిందో, ఆ సాయంకాలంనుండీ ముందు నీవు చెప్పు" అన్నాడు కింది పెదవి మెలితిప్పుతూ.

జరిగినదంతా చెప్పింది.

"మా అమ్మ అంటే మా అత్తగారు మనమీద ఉన్న అనుమానం నా ఫోటో చూసి దృఢపరుచుకొంది. ఇంకేమి ఉంది! అనుమానమనే మొక్క కొమ్మలు విస్తరింప చేసుకొని వృక్షమైంది. అంతే!!"

"అంటే?"

"అంటే, టాబ్లెట్స్ డోసు ఎక్కువయి నీకు సరిగ్గా నిద్రలేని కారణంగా, కళ్లు తిరిగి వమనం చేస్తే, మన పాపాయి నీ కడుపులో ఉందనుకొన్నారు!"

సిగ్గుతో తల వంచుకొన్న ఉషను దగ్గరగా పొదివి పట్టుకుంటూ తిరిగి అన్నాడు: "నోరులేని పిచ్చిపిల్లవు కాబట్టే నోరు మూసుకొన్నావు నీవు. మా మామగారు అంటే మీ నాన్నగారు చెయ్యని తప్పును నా తలమీద రుద్దుతూ పిలిచి, రెండే రెండు నిమ్మకాయలు ఇచ్చారు కట్నానికి బదులు. రాత్రికి రాత్రి తీసుకొని వచ్చి పెళ్ళి చేశారు అతి చౌకలో." హాయిగా నవ్వుతూ అన్నాడు.

"నేనుపిచ్చిపిల్లను. స్వయాన మాఅమ్మఅంటూంటే 'కాదు' అనే ధైర్యం నాలో లేకపోయింది. సరే, మీరు గురువుగారు ఎలా ఊరుకొన్నారు ఇంత పచ్చి అబద్ధాన్ని మీమీద వేస్తూంటే? నన్ను ఏమని తలిచారు? అసహ్యం వేయలేదూ?"

"లేదు. నీకోసం ఆమాత్రం కష్టపడందే దేవత లాంటి అర్ధాంగి దొరుకుతుందా! ఎప్పుడూ తారాపథాన్ని తిలకించే నన్ను ఏ సూర్యచంద్రులో తమ అంశాలను నీ కిచ్చారనుకొన్నా! లేదా చరిత్ర ప్రసిద్ధికెక్కిన ఆనాటి కుంతీదేవిలాగ, లేక స్త్రీలలో దీపించుచున్న కన్య పరిశుద్ధాత్మతో గర్భం ధరించిన మేరీమాతలాగ, అదృష్టవంతురాలు, లోకప్రాణీయురాలు అయిన భార్య దొరుకుతున్నది. అటువంటి భార్య దగ్గర మూర్ఖుడు ఉంటాడా!..."

"చాలు! ఆపండి, ఆపండి" అంటూ కాళ్ళమీద పడి మొక్కింది ఉష.

భళ్ళుమని తలుపులు తెరుచుకొన్నాయి. చేతిలోని వస్తువులు కింద పడవేసి పార్వతీశంగారు అమాంతంగా వచ్చి మోహన్‌ను కౌగిలించుకొన్నారు. మరి ఒక మెట్టు దిగి వచ్చి ఇద్దరిని చుట్టివేశాడు. జానకమ్మ ఏడుస్తూ కూతుర్ని హృదయానికి హత్తుకుంది.

"క్షమించు తల్లీ! అజ్ఞానంతో ఎంతో పాపం చేశాను" అని దుఃఖించింది.

"నీ అజ్ఞానంతో బంగారంలాంటి అల్లుణ్ణి అడగకుండానే కాంక్షనే చేశావుగా!" ఆనందబాష్పాలు తుడుచుకుంటూ అన్నారు పార్వతీశంగారు.

వారి చెయ్యి పట్టుకుంటూ "మీ కెలా తెలిసింది?!" అన్నాడు మోహన్.

"మీ ఎంత నవ్వువిని అలాగే ఆగిపోయాము లోపలకు వచ్చేవాళ్లమంతా! ఆ తరువాత బొమ్మలు మూడ గానే గట్టి మాటలే విన్నాము!" అన్నాడు. ఇప్పటికి చెల్లెలిపైవు మామయ్యారని.

కూతురు బుగ్గ లునిమురుతూ, "నా బిడ్డకు ఘనంగా ఏడు రోజులు పెండ్లి చేస్తా తిరుమల కొండమీద" అంది జానకమ్మ.

"రెండుసార్లు పెండ్లి చేసుకోమని నా ముఖాన రాశాడు కాబోలు భగవంతుడు" అన్నాడు ఛలోక్తిగా మోహన్. వారి నవ్వులతో ఆ గది నిండిపోయింది.

ఏమిటా గలభా అని పరిగెత్తుకు వచ్చిన మానేజరు, సర్వర్లు, పక్కగదులవాళ్ళు వచ్చి వీరి నవ్వుచూసి, అసలు సంగతి తెలియక పోయినా తమలో నవ్వుకున్నారు. చక్కిలిగింతలు పెట్టినట్టు అందరు ఒక్కమారుగా నవ్వారు.

నవ్వులతో ప్రతిధ్వనించిందా హోటలు. ★